క్లుప్తంగా

ఇసుక అక్రమ రవాణాపై చర్య తీసుకోండి

రఘునాథపల్లి: మండలంలోని పలు గ్రామాల వాగుల నుంచి అక్రమంగా తరలిస్తున్న ఇసుక రవాణాపై చర్యలు తీసుకోవాలని మండల కేంద్రానికి చెందిన గణేష్‌సింగ్‌ఠాకూర్ సోమవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. శ్రీమన్నారాయణపురం, ఎల్లారెడ్డిగూడెం నుంచి రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ మార్గంలో ఇసుక రవాణా అవుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం మండల కమిటీ ఎన్నిక



బచ్చన్నపేట: రేషన్ డీలర్ల సంఘం నూతన మండల కమిటీని సోమవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గూడెపు తిరుపతి, ఉపాధ్యక్షుడిగా ఇమ్మడి రాజేష్‌ఖన్నా, కోశాధికారిగా పుణ్యవతి, కార్యదర్శిగా కృష్ణవేణి, సలహాదారులుగా జిల్లా బుచ్చయ్య, చల్ల రాజిరెడ్డి, ప్రసన్న, విజయలక్ష్మితోపాటు కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ డీలర్ల సమస్యలను పరిష్కరించడానికి ముందుంటామని తెలిపారు.

శివాలయ అభివృద్ధి..



కొడకండ్ల: మండలకేంద్రంలోని శివాలయ అభివృద్ధి కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. అభివృద్ధి కమిటీ గౌరవ అధ్యక్షుడిగా పేరం రాము, అధ్యక్షుడిగా పసునూరి మధుసూదన్, ప్రధాన కార్యదర్శిగా దామెర రమేష్, కోశాధికారిగా దోర్నం ప్రభాకర్, ప్రతినిధిగా జ్ఞానేశ్వరచారి, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా దూలం సతీష్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా కుందూరు అమరేందర్‌రెడ్డి, అందె యాకయ్య, మసురం వెంకటనారాయణ, ఎలపాటి లక్ష్మారెడ్డి, నేతి కొండయ్య, ముంగి చంద్రశేఖర్, కొలిపాక సోమయ్య, గౌరి సోమన్న, ప్రచార కార్యదర్శులుగా కోటేశ్వర్‌రావు, శశిరేఖ, రామాచారి, నర్సింహ్మరాజు, రాగ్యానాయక్, నాగరాజు, సోమన్న, యాకన్న, ఆంజనేయచారి, వెంకటేష్, వెంకన్న, ఈసీ సభ్యులుగా దామెర రవీందర్, నవీన్, రమేష్, లింగయ్య, సతీష్, కృష్ణ, రవిలు, గౌరవ సలహాదారులుగా పాలకుర్తి గౌతంశర్మ, కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి, దామెర శ్రీనివాస్, ఉపేంద్రాచారి, సింగరం చంద్రయ్య, ఉపేందర్‌లు ఎన్నికై నట్లు పూజారి నాగదక్షిణమూర్తి తెలిపారు.

దారి పునరుద్ధరించాలి



బచ్చన్నపేట: బండనాగారం ప్రభుత్వ పాఠశాల నుంచి లద్నూర్ వైపు వెళ్లే వ్యవసాయ దారిని కొందరు ఆక్రమించారని వెంటనే పునరుద్ధరించాలని రైతులు కోరారు. సోమవారం దారిలో ముళ్ల కంచె వేసి రైతులు ఆందోళన చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ సంవత్సరాల తరబడి ఈ దారి మీదుగా వ్యవసాయ బావుల వద్దకు వెళ్తున్నామని అన్నారు. ఇటీవల కొందరు దారిని ఆక్రమించారని, సంబంధిత అధికారులు చొరవ తీసుకొని బాటను పునరుద్ధరించాలని కోరారు. రైతులు మానెపల్లి బాలరాజు, ఈదులకంటి ఎల్లారెడ్డి, సవాదు లక్ష్మారెడ్డి, ఉత్కం లింగం, ఇజ్జగిరి యాదయ్య పాల్గొన్నారు.

ఆర్థికసాయం

చిల్పూరు: మండలంలోని చిన్నపెండ్యాలకు చెందిన తాళ్లపల్లి అంజిబాబు ఇటీవల మృతి చెందాడు. కాగా, సోమవారం గ్రామానికి చెందిన తాళ్లపల్లి పెద్దోళ్ల సమ్మయ్య, సంపత్, క్రాంతికుమార్ బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు.

రేపటి నుంచి క్రికెట్ పోటీలు

లింగాలఘణపురం: మండలంలోని కళ్లెంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 31, జూన్ 1వ తేదీల్లో గ్రామస్థాయి క్రికెట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్నేహయూత్ అసోసియేషన్ అధ్యక్షుడు క్రాంతి తెలిపారు. 2వ తేదీన గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతి రూ.3వేలు, ద్వితీయ బహుమతి రూ.1,500 అందజేయడం జరుగుతుందని వివరించారు.

చికిత్సపొందుతున్న వ్యక్తి మృతి



జఫర్‌గఢ్: మండల కేంద్రానికి చెందిన ఎండి మజహర్ పురుగుల మందు తాగి ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు స్థానిక ఎస్సై బి.శంకర్‌నాయక్ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులతో ఎండి మజహర్ (48) ఈ నెల 28వ తేదీన పురుగుల మందు తాగాడు. వెంటనే చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు ఎంజీఎంకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సోమవారం శవపంచనామా నిర్వహించినట్లు ఎస్సై పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు.

అంధత్వ నివారణకు ప్రత్యేక కృషి



దేవరుప్పుల: బంజర కంటివెలుగు శిబిరంలో ప్రజాప్రతినిధులు



రఘునాథపల్లి: శిబిరంలో కంటి పరీక్ష చేస్తున్న డాక్టర్ సందీప్

దేవరుప్పుల: గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అన్ని వర్గాల ప్రజల అంధత్వ నివారణకు తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం బంజరలో ఏర్పాటు చేసిన కంటివెలుగు శిబిరాన్ని సర్పంచ్ మాలోత్‌ కవిత కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రాథమిక అంధత్వాన్ని గుర్తించకుండా అనేక మంది కంటిసమస్యలు వస్తున్న క్రమంలో ఉచితంగా వైద్యపరీక్షలు చేసి అద్దాలు ఇవ్వడం హర్షణీయమన్నారు. గ్రామీణ ప్రజలు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైద్యులు మనోజ్, సూపర్‌వైజర్ యూనస్, హెల్త్ అసిస్టెంట్ రాజశేఖర్, జావీద్, ఏఎన్‌ఎంలు విజయ, భాగ్య, ఆశవర్కర్లు అనూష, బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి క్రాంతి కుమార్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేత్ర పరీక్షలు తప్పనిసరి

రఘునాథపల్లి: 18 ఏళ్లు పైబడిన వారంతా తప్పనిసరిగా నేత్ర పరీక్షలు చేయించుకొని కంటి పాపను కాపాడుకోవాలని మండల వైద్యాధికారి కమల హాసన్ సూచించారు. సోమవారం మండలంలోని ఇబ్రహీంపూర్‌లో ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు శిబిరంలో ఉచితంగా పరీక్షలు చేసి మందులు, కళ్ల జోళ్లు అందిస్తారని, గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సర్పంచ్ దొరగొల్ల ఐలమ్మ, మెడికల్ క్యాంపు ఆఫీసర్ రఘువంశీ, ఆప్తమెట్రిస్ట్ కందగట్ల సందీప్, హెల్త్ సూపర్‌వైజర్లు బిక్కునాయక్, ఝాన్సీరాణి, విష్ణువర్ధన్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నర్సింహా, రైతుబంధు మండల సభ్యుడు దొరగొల్ల యాదగిరి, వార్డు సభ్యులు కొండ అశోక్, గిరబోయిన సతీష్, మధు, ఏఎన్‌ఎం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

మళ్లీ వచ్చేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమే



పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ గోవర్ధన్

నర్మెట: ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలోని బీఆర్‌ఎస్ ప్రభుత్వమే రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వస్తుందని, కేసీఆర్ ముఖ్యమంత్రిగా హ్యాట్రిక్ సాధించడం ఖాయమని ఎంపీపీ తేజావత్ గోవర్ధన్ అన్నారు. స్థానిక పీహెచ్‌సీలో తలపెట్టిన అభివృద్ధి పనులకు సోమవారం ఎంపీడీఓ ఎండి ఖాజామొయినొద్దీన్, జెడ్పీ కోఆప్టెడ్ ఎండి గౌస్‌తో కలిసి భూమిపూజ నిర్వహించి మాట్లాడారు. కేసీఆర్ తలపెట్టిన అభివృద్ధిపనులు దేశంలోనే ఆదర్శవంతంగా నిలుస్తున్నాయని అన్నారు. మండలకేంద్రంతోపాటు, గండిరామారం, ఆగాపేటలలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాల నిర్మాణాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ. 20.65 లక్షలతో అదనపుగది నిర్మాణం, మరమ్మత్తులు, ఆధునీకరణ పనులకు వెచ్చించనున్నట్లు ఏఈఈ గురిజాల ప్రదీప్ కుమార్, నాగభూషణం తెలిపారు. మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రామిని శిరాజ్ గుప్తా, సర్పంచ్ ఆమెడపు కమలాకర్ రెడ్డి, వైద్యాధికారులు డా. కిషోర్, డా. రవితేజ, డా.ప్రతిమ, ఎంపీటీసీ 2 ముక్కెర యాదమ్మ రామస్వామి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి కంతి రాజలింగం, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కానిస్టేబుల్ వీరన్నకు సత్కారం



వరంగల్ క్రైం: మల్లన్నగండి రిజర్వాయర్‌లో గల్లంతైన వ్యక్తిని ధైర్యం చేసి కాపాడేందుకు ప్రయత్నించిన ఓ కానిస్టేబుల్‌ను వరంగల్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ ఘనంగా సత్కరించి, నగదు బహుమతి అందించారు. సోమవారం నగరంలోని నిట్ ప్రాంగణంలో పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ సత్కరించారు. చిల్పూరు మండలం గార్లగడ్డ తండా పంచాయతీ పరిధి మల్లన్నగండి రిజర్వాయర్‌లో గల్లంతైన శేఖర్‌ను రక్షించేందుకు స్థానికులు ఎవ్వరు కూడా సాహసించలేదు. వెంటనే అక్కడికి చేరుకున్న కానిస్టేబుల్ వీరన్న ధైర్యం చేసి యువకుడి కోసం రిజర్వాయర్‌లోకి దూకి కాపాడే ప్రయత్నం చేశారు. కానీ అప్పటికే యువకుడి మృతి చెందాడు. యువకుడిని కాపాడేందుకు ధైర్యం చేసి ప్రయత్నించిన కానిస్టేబుల్ వీరన్నను సీపీ సత్కరించి, నగదు రివార్డును అందించారు.

చిల్పూరులో..

చిల్పూరు: మల్లన్నగండి రిజర్వాయర్‌లో గల్లంతైన యువకుడిని కాపాడేందుకు చిల్పూరు కానిస్టేబుల్ వీరు వీరన్న ధైర్యం చేసి ప్రయత్నించడం అభినందనీయమని బీజేపీ రాష్ట్ర నాయకుడు బొజ్జపల్లి సుభాష్ అన్నారు. చిల్పూరుగుట్ట పోలీస్ స్టేషన్ వద్ద సోమవారం వీరన్నకు సన్మాన కార్యక్రమాన్ని పార్టీ మండల అధ్యక్షుడు పెండ్యాల దిలీప్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు వీరన్నను ఘనంగా సన్మానించారు. గొల్లపల్లి వాసు, పన్నీరు అశోక్, గుగులోతు మధు, గాలి రాజు, బాణాల శ్రీను, రజనీకర్, గంటి ఉపేందర్, శ్రవణ్, రాకేష్, బాల్నె శ్రీను ఉన్నారు.

సామాజిక సేవ అలవర్చుకోవాలి

కొడకండ్ల: ప్రతి ఒక్కరూ సామాజిక సేవను అలవర్చుకోవాలని మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు, ఎంపీఐ గంట రవీందర్ కోరారు. సోమవారం రామవరంలో ఫ్రెండ్లీకేర్ ఫౌండేషన్ దాతల సహకారంతో నిర్మించిన ఇంటిని ఆయన ప్రారంభించి నిరుపేద వృద్ధురాలు సైదాబీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వృద్ధురాలి దీన పరిస్థితిని తెలుసుకొన్న వెంటనే ఫ్రెండ్లీకేర్ ఫౌండేషన్ స్పందించి దాతల సహకారంతో 15 రోజుల్లో ఇంటిని నిర్మించి అందజేయడం అభినందనీయమని, ఇలా ప్రతి ఒక్కరు తమవంతు సామాజిక స్ఫూర్తిని పెంపొందించుకొని సాయం చేయాలని కోరారు. ఫ్రెండ్లీకేర్ ఫౌండేషన్ అధ్యక్షుడు పెద్దపూడి ప్రసన్నపాల్ మాట్లాడుతూ భవిష్యత్తులోను ఇదే స్ఫూర్తిని కొనసాగిస్తూ దాతల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలను స్వచ్ఛందంగా అందిస్తామన్నారు. టీఎస్‌ఆర్‌ఎస్ ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్, అక్షర కాన్సెప్ట్ కరస్పాండెంట్ వల్లపు శ్రీనివాస్, మైరెడిమేర్ స్కూల్ చైర్మన్ జాషువా పాల్గొన్నారు.



గృహాన్ని ప్రారంభిస్తున్న రవీందర్

బీఆర్‌ఎస్ వైఫల్యాలను ఎండగట్టాలి



నినాదాలు చేస్తున్న నాయకులు

నర్మెట: ప్రతీకార్యకర్త సైనికుడిలా పనిచేస్తూ బీఆర్‌ఎస్ వైఫల్యాలను ఎండగడుతూ బీజేపీ తలపెట్టిన అభివృద్ధిపనులను ఇంటింటి ప్రచారం చేపట్టాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు, భాగ్యనగర్ ఇన్‌చార్జ్ కేవీఎల్‌ఎస్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు బైజాడి బీరప్ప పిలుపునిచ్చారు. మండలకేంద్రంలోని వినాయక గార్డెన్స్‌లో సోమవారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి వారు ముఖ్య అతిథులగా హాజరై మాట్లాడారు. కేంద్రప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టడంతోపాటు వేలకోట్ల రూపాయల నిధులు రాష్ట్రానికి కేటాయిస్తున్నా కేసీఆర్ ప్రభుత్వం ప్రధాని మోదీపై బురద జల్లుతుందని అన్నారు. ఎన్నికల సమయం ఆసన్నమవుతున్నందున ప్రతీనాయకుడు ప్రజలమధ్యన తిరుగుతూ బీజేపీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో విజయం సాధించాలని అన్నారు. నియోజక వర్గ కన్వీనర్ బల్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి ప్రయాగ నాగభూషణ శర్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు షాతెల్లి రాజు, బైరగోని ఆంజనేయులు, మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు అఫ్జల్, దరావత్ నరేష్, ధరావత్ వినోద్, గంగం ప్రభాకర్‌రెడ్డి, మంద వాసుదేవరెడ్డి పాల్గొన్నారు.

న్యాయం చేయండి

రఘునాథపల్లి: ఇంటి స్థలాన్ని అక్రమించి ఇల్లు నిర్మాణం చేపట్టిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని ఓ వృద్ధ దంపతులు నిరసన తెలిపిన సంఘటన మండలంలోని భానాజీపేటలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన కన్న బుచ్చయ్య-లక్ష్మి దంపతులకు కుమారులు లేకపోవడంతో వృద్ధాప్యంతో హైదరాబాద్‌లోని కూతురు వంగ మంజుల వద్ద ఉంటున్నారు. గ్రామంలో బుచ్చయ్య ఖాళీ స్థలం పక్కనే దాయాదులకు చెందిన కన్న సుధాకర్ దాదాపు 30 గజాల స్థలాన్ని ఆక్రమించి ఇంటి నిర్మాణం చేపట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ విషయంపై బుచ్చయ్య గ్రామ పెద్దలను ఆశ్రయించగా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించాడు. సమస్య ఆలా ఉండగానే సుధాకర్ ఇంటి నిర్మాణం కొనసాగిస్తుండటంతో సోమవారం వృద్ధ దంపతులు కూతురు మంజులతో కలిసి వివాద స్థలం వద్ద బైఠాయించారు. దీంతో ఇరు కుటుంబాల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకోగా పోలీసులు చేరుకొని శాంతింపజేశారు. కొన్నాళ్లుగా మా ఖాళీ స్థలాన్ని అక్రమిస్తూ ఇబ్బందులకు గుర్తి చేస్తున్నారని తమకు న్యాయం చేయాలని వృద్ధ దంపతులు పోలీసులను వేడుకున్నారు.



న్యాయం చేయాలని కోరుతున్న వృద్ధ దంపతులు

దశాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి



సూచనలు ఇస్తున్న తహసీల్దార్

చిల్పూరు: తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు కలిసి జయప్రదం చేయాలని తహసీల్దార్ విమల అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం పంచాయతీ కార్యర్శులు, కారోబార్లతో ఉత్సవాల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ జూన్ 2 నుంచి 22 వరకు నిర్వహించే ఉత్సవాలను జయప్రదం చేయడంలో అధికారులు, ఉద్యోగులు సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పులుగు వేణుగోపాల్ రెడ్డి, ఎంపీఓ మధుసూదన్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

గత ప్రభుత్వాల పాలనలో రక్తపాతం



అభివాదం చేస్తున్న వినోద్‌కుమార్, సారయ్య, రాజయ్య తదితరులు

స్టేషన్‌ఘన్‌పూర్: గత టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వాల పాలనలో తెలంగాణలో రక్తపాతాలు, ఎన్‌కౌంటర్లు, రైతుల ఆత్మహత్యలతో భయాందోళనకర పరిస్థితులు ఉండేవని తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని ఛాగల్లులో మీదికొండ క్లస్టర్ బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళన సమావేశాన్ని సోమవారం నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన వినోద్‌కుమార్ మాట్లాడారు. 14 సంవత్సరాలు సకలజనులు ఉద్యమ నేత కేసీఆర్ నాయకత్వంలో పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామన్నారు. గతంలో పాలించిన టీడీపీకి, కాంగ్రెస్ పాలకులకు తెలివిలేదని, తెలంగాణ ప్రజలు భయాందోళనతో జీవితాలు గడిపేవారన్నారు. అరెస్టులు, ఎన్‌కౌంటర్లు, రక్తపాతం, కరువుతో రైతుల ఆత్మహత్యలు ఉండేవని, ప్రస్తుతం తెలంగాణ బ్రహ్మాండంగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజాదరణ ఉన్న వారికే సీఎం కేసీఆర్ అవకాశం ఇవ్వనున్నారని ఆయన అన్నారు.

వైఎస్సార్ ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా రాజయ్య: ఎమ్మెల్సీ సారయ్య

దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశీస్సులతోనే తాటికొండ రాజయ్యకు కాంగ్రెస్ నుంచి ఎమ్మెల్యేగా అవకాశం వచ్చిందని ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య అన్నారు. అయితే తెలంగాణ ఉద్యమ సమయంలో అధికార కాంగ్రెస్ పార్టీకి, ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి రాజయ్య ఉద్యమానికి ఊపు తెచ్చారన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరేలా పార్టీ శ్రేణులు కంకణబద్ధులై పనిచేయాలన్నారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య, ఎమ్మెల్యే సతీమణి ఫాతిమామేరి, జడ్పీటీసీ మారపాక, ఎంపీపీ కందుల రేఖ, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, నాయకులు ఆకుల కుమార్, మనోజ్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, ఘన్‌పూర్ సర్పంచ్ సురేష్‌కుమార్, ఛాగల్లు ఎంపీటీసీ స్వరూపగణేష్, రమేష్, నర్సింహారెడ్డి, సరిత, లక్ష్మి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

జనగామ రూరల్: వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుంది.. జిల్లాలో పార్టీ జెండా ఎగరాలి.. ఇందుకు యూత్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని కాంగ్రెస్ పార్టీ 'యూత్ జోడో.. బూత్ జోడో' కోఆర్డినేటర్ శ్రీనివాస్ అన్నారు. సోమవారం పాలకుర్తి, జనగామ నియోజకవర్గ కార్యకర్తలతో నిర్వహించిన 'యూత్ జోడో' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో బూత్ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడమే లక్ష్యం కార్యకర్తలు కృషి చేయాలని, కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన రైతు, యూత్ డిక్లరేషన్‌ను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శివరాజ్, రమేష్, హరీశ్, ప్రభాకర్, శ్రీధర్, రాజేష్, సతీష్, మల్లేష్, రాజు, భాస్కర్, సురేష్, అర్జున్ పాల్గొన్నారు.



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న యూత్ నాయకులు

ప్రజా గర్జనను జయప్రదం చేయండి

రఘునాథపల్లి: సీపీఐ ఆధ్వర్యంలో భద్రాది కొత్తగూడెంలో జూన్ 4న నిర్వహించే పార్టీ ప్రజా గర్జన బహిరంగసభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు, మండల కార్యదర్శి కావటి యాదగిరి పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన పార్టీ నాయకులతో కలిసి ప్రజాగర్జన సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎక్కడికక్కడ ఎండగట్టాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిందన్నారు. సభకు జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా, రాష్ట్ర రథసారధి సాంబశివరావు, ముఖ్య నేతలు హాజరు కానున్నట్లు తెలిపారు. లక్ష మందితో నిర్వహించే ప్రజాగర్జనకు పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలి వచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బాల్నె ఉదయ్, కల్పగూరి నాగరాజు, వెంకన్న, కుమార్, రమేష్, యాదగిరి, మహేష్‌బాబుతోపాటు తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

మట్టి రోడ్డు పనులు ప్రారంభం



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సర్పంచ్

తరిగొప్పుల: మండలంలోని అక్కరాజుపల్లి నుంచి మంగలివాని కుంట వరకు గ్రామపంచాయతీ నిధులతో చేపట్టిన మట్టి రోడ్డు పనులను సర్పంచ్ అమిరిశెట్టి వీరేందర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ.65,000 గ్రామపంచాయతీ నిధులతో పాటు, రోడ్డుకిరువైపునా రైతుల సహకారంతో మట్టి రోడ్డు నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. గ్రామస్తులు జొన్నగోని సుదర్శన్‌గౌడ్, వార్డు సభ్యులు కేశం రమేష్, అంకం రాజు, సుధాకర్ ,ఐలయ్య, రాజు, కొమురయ్య, సురేష్, సంపత్ పాల్గొన్నారు.

కరెన్సీపై అంబేడ్కర్ ఫొటో ముద్రించాలని వినతి



జనగామ రూరల్: అంబేడ్కర్ ఫొటోను కరెన్సీపై ముద్రించాలని ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరుపోతుల పరశురామ్, రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్యతో కలిసి సోమవారం ఢిల్లీలోని బీసీ కమిషన్ చైర్మన్ హన్స్ రాజ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన స్పందిస్తూ రాష్ట్రపతికి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు లేఖ రాస్తామని చెప్పినట్టు వారు తెలిపారు. అలాగే నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనానికి అంబేడ్కర్ పేరు పెట్టాలని కోరారు.

మళ్లీ వెలసిన గుడిసెలు

బచ్చన్నపేట: మండలంలోని గోపాల్‌నగర్‌లో 174 సర్వేనంబర్‌లో పలు గ్రామాల ప్రజలు సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం మళ్లీ గుడిసెలను వేశారు. వారం రోజుల క్రితం ఇదే సర్వే నంబర్‌లో పై భాగాన 600 కుటుంబాలు గుడిసెలను వేశారు. ఇది ఉద్రిక్తత పరిస్థితులకు దారి తీయడంతో సీఐ నాగబాబు, తహసీల్దార్ వినయలత, ఎస్సై నవీన్‌కుమార్ విషయం తెలుసుకొని ఘటనా స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను శాంతింపజేశారు. ఈ భూమి కోర్టు పరిధిలో ఉన్నందున తుది తీర్పు వచ్చే వరకు ఇరు వర్గాలు అటు వైపు వెళ్లకూడదని నచ్చజెప్పారు. వారం రోజులు గడిచిన తర్వాత అదే సర్వే నంబర్ గిరబోయిన అంజయ్య భూమిలో వరి కోత కోసిన అనంతరం స్థలంలో గుడిసెలను 400 మంది వేశారు. రోజు రోజుకు 174 సర్వేనంబర్ చిలికి చిలికి గాలి వానలా మారనున్నట్లు ఉంది. ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు చొరవ తీసుకొని ఈ భూ వివాదానికి తెర దించాలని పలువురు అంటున్నారు.



గోపాల్‌నగర్‌లో వెలసిన గుడిసెలు

ఇది మా భూమి..

మండలంలోని గోపాల్‌నగర్‌లోని చిన్నరామన్‌చర్ల రెవెన్యూ శివారు 174 సర్వే నంబర్‌లోని భూమిని తాతల తండ్రుల నుంచి అనుభవిస్తున్నామని గిరబోయిన అంజయ్య, పస్తం జగన్నాథం, జలేందర్ తెలిపారు. తమ సొంత భూమిలో అక్రమంగా గుడిసెలు వేయడం సమంజసం కాదన్నారు. ఈ విషయమై మా భూమిని మేమే సేద్యం చేసుకునేలా సంబంధిత అధికారులు చూడాలని కోరారు.

పాలకుర్తిలో నీలి జెండా ఎగురవేస్తాం

పాలకుర్తి టౌన్: పాలకుర్తి నియోజకవర్గంలో నీలి జెండా ఎగరవేసి బహుజన రాజ్యాధికారం సాధిస్తామని బీఎస్పీ పాలకుర్తి అసెంబ్లీ అధ్యక్షుడు జిలుకర రవికుమార్ అన్నారు. సోమవారం నియోజవర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన నూతన కమిటీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుడు జిలుకర రవికుమార్‌కు ఆ పార్టీ జిల్లా ఇన్‌చార్జ్ నిర్మాల రత్నం, జిల్లా అధ్యక్షుడు బసవగళ్ల సిద్దయ్య నియామకపత్రాన్ని అందజేశారు. కమిటీ సభ్యులు ఈదునూరి ప్రసాద్, చిలుముల కృష్ణ, రాపాక కిరణ్, పడటింటి భాస్కర్, బీఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



నర్మెట: మండలంలోని ఇసుకబాయితండాలో భక్తుల విరాళాలతో గ్రామస్తులు ఎల్లమ్మగుడి నిర్మాణం చేపట్టారు. కాగా, బీఆర్‌ఎస్ ఉమ్మడి మండలాల కన్వీనర్ పెద్ది రాజిరెడ్డి రూ. 50 వేలు ఆదివారం ఆలయకమిటీకి విరాళంగా ఇచ్చారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, తండావాసులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. సర్పంచ్ బానోత్ అనితా మంగసీయ, ఎంపీటీసి బానోత్ లలిత సోమ్లా, పీఏసీఎస్ డైరెక్టర్ బానోతు రాములు, ఉపసర్పంచ్ హరిలాల్, గ్రామశాఖ అధ్యక్షుడు లాలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.